పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ముగిసిన నెట్ బాల్ మెన్ టోర్నమెంట్...





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 13**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నెట్ బాల్ మెన్ టోర్నమెంట్ ప్రారంభ సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైర సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్రీడారంగంలో భారతదేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో చాటే విధంగా క్రీడాకారులు తయారవ్వాలని ఓటమిని గెలుపునకు సోఫానాలుగా మలుచుకోవాలని డి ఆర్ ఎన్ ఎస్ సి వి ఎస్ కళాశాల అధ్యక్షులు తేళ్ళ సుబ్బారావు ,ఉపాధ్యక్షులు డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు , సెక్రటరీ మైలవరపు శివానంద్ కుమార్ లు తెలిపారు .ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విశ్వవిద్యాలయ నెట్ బాల్ మెన్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. ఈ టోర్నమెంట్లో ఫైనల్స్ కి చేరిన డిఆర్ఎన్ఎస్ సివిఎస్ కళాశాల యూనివర్సిటీ కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్ల మధ్య సాగిన పోటీలలో ఇరుజట్ల క్రీడాకారులు వారి నైపుణ్యాలను ప్రదర్శించగా ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఆటలో యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల విన్నర్స్ గా గెలుపొంది ట్రోఫీ ని కైవసం చేసుకుంది . ద్వితీయ స్థానంలో డిఆర్ఎన్ఎస్ సి వి ఎస్ జట్టు , తృతీయ స్థానంలో ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టులు సాధించాయి . టోర్నమెంట్లో ఉత్తమ నైపుణ్యాన్ని కనబరిచిన క్రీడాకారులను ఏ ఎన్ యు నెట్ బాల్ మెన్ జట్టుకి ఎంపిక చేశారు . ఈ కార్యక్రమంలో ఏ ఎన్ యు అబ్జర్వర్ డాక్టర్ ప్రీతం ప్రకాష్ , మెంబర్స్ సిహెచ్ వెంకట్రావులు, ఏడుకొండలు యూనివర్సిటీ జట్టుని ప్రకటించారు . ఈ కార్యక్రమంలో ట్రెజరర్ బచ్చు రామలింగేశ్వర రావు, జాయింట్ సెక్రటరీ బేతంచెర్ల రామకోటేశ్వరరావు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్ వెంకన్న రావు పిడి ప్రవీణ్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు సమాజం కోసమే విలేకరులు



**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ బాపట్ల డిసెంబర్ 13:**

బాపట్ల:సమాజంలో జరిగే మంచి, చెడులను ప్రజలకు,ప్రభుత్వాలకు తెలియజేసే వ్యక్తులే మీడియా మిత్రులు అని అటువంటి మీడియా మిత్రులపై దాడులు చేయడం క్షమించరాని నేరమని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. మీడియా ప్రతినిధుల పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం బాపట్ల తహసిల్దార్ కు వినతిపత్రాన్ని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో టీవీ9 విలేకరిపై సినీ నటుడు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. పులివేందుల నియోజకవర్గంలో వేముల మండల కేంద్రంలో న్యూస్ కవరేజ్ చేస్తున్న సాక్షి రిపోర్టర్ పై అక్కడ తెదేపా నాయకులు కార్యకర్తలు దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా రాజకీయాలకు సంబంధం లేకుండా మీడియా మిత్రులు పని చేస్తారని ఎవరు మెప్పు కోసమో మీడియా మిత్రులు పని చేయరనే విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తుంచుకోవాలన్నారు. కేవలం మీడియా మిత్రులు వారు చేసే సంస్థ కోసం వార్తల సేకరణ కోసమే చేస్తారు తప్ప ఒకరికి వంతు పలకడం చేయరానే విషయాన్ని గమనించాలన్నారు. తెలుగు రాష్ట్రాలలో మీడియా మిత్రులపై దాడి చేసిన వారిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని మీడియా మిత్రుల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వాలు తీసుకురావాలన్నారు. తెలంగాణలో టీవీ9,ఆంధ్ర ప్రదేశ్ లో సాక్షి ప్రతినిధులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మరల ఇటువంటి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బండ్రెడ్డి గోపి, బుర్ర ఆంజనేయులు, విన్నకోట శ్రీనివాసరావు,జోగి సువర్ణరాజు, చల్లా శ్రీనివాసరావు ఉన్నారు.

# లైట్ మోటార్ ఓనర్స్ - వర్కర్స్ యూనియన్ కార్యకలాపాలకు అన్ని విధాలా సహకారం అందిస్తాను - ప్రత్తిపాటి







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 13**

లైట్ మోటార్ ఓనర్స్ - వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి పక్కన విజయా బ్యాంక్ ఎదురుగా ఉన్న సర్వీస్ రోడ్డు యందు నూతనంగా ఏర్పాటు చేసిన జీప్ స్టాండ్ ను మాజీ మంత్రి , స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే పేరుగాంచిన జీపుల తయారీ పరిశ్రమ చిలకలూరిపేట పట్టణంలో ఉన్నదని,ఈ రంగంలో ఉన్న కార్మికుల, డ్రైవర్లు, యాజమానుల కష్టాలు తనకు బాగా తెలుసునని,2004 లోనే ప్రభుత్వం మోటార్ వెహికల్ రంగం పై విధించిన ఆంక్షలను నిలుపుదల చేయాలని నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి మీ సమస్యలను తీసుకువెళ్ళానని వారు గుర్తు చేసుకున్నారు. మీ యూనియన్ లో ఇళ్ళు లేని నిరుపేద కుటుంబాలకు టిడ్కో గృహ సముదాయాలలో ఇళ్లు ఏర్పాటు చేస్తానని ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు. అలా ఎక్కువ మంది ఇళ్లు కావలసిన వారు ఉంటే, అందరికీ ఒక బ్లాక్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అలాగే స్టాండ్ ఉన్న ప్రదేశంలో కార్యాలయానికి ఒక గదిని కట్టుకోవడానికి అనుమతిని ఇప్పిస్తానని, విద్యుత్ మీటర్ ఏర్పాటుకు అనుమతిని ఇప్పిస్తానని తెలిపారు. మీ యూనియన్ సభ్యులకు ఎటువంటి సహకారాన్ని అయినా అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, మీ సమస్యలను అన్నింటినీ లిఖిత పూర్వకంగా అందిస్తే తగు చర్యలు తీసుకుంటానని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.అనంతరం యూనియన్ కార్మికులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి రాజారామేశ్, టీడీపీ నాయకులు షేక్ కరిముల్లా, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్, తోట బ్రహ్మస్వాములు, మస్తాన్ వలీ, యూనియన్ నాయకులు తదితరులున్నారు.

# గురు దత్తాత్రేయ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రతిపాటికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 13**

పట్టణంలోని, ఫైర్ ఆఫీసు ఎదురు గల గురు దత్తాత్రేయ స్వామి వారి దేవాలయంలో శుక్రవారం 23వ వారికోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమనికి హాజరైన స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. ముందుగా ఆలయ అర్చకులు ప్రతిపాటికి స్వాగతం పలికి ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించరు, ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు తో పాటు జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్ , తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు అల్లా బక్షు తండ్రి మృతి నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రతిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 13:**

పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడుగా రచయితగా అల్లాభక్షు ఎంతోమంది యువ జర్నలిస్టులకు మార్గ దర్శనం గా పుర ప్రముఖులు రాజకీయవేత్తల తో ప్రశంసలు పొందారని స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం అల్లా భక్షుతండ్రి అబ్దుల్ కలాం ఉదయం మృతి చెందడం జరిగింది,స్థానిక18వ వార్డులోని కళామందిర్ థీయటర్ వెనుక సలాం తోట లోని అల్లాభ క్షు నివాసంలో ఉంచిన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారితో పాటు, జనసేన నాయకులు తోట రాజా రమేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా,అజహరుద్దీన్, కోటేశ్వరరావు మౌలాలి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతకుఅండగా వైసిపి కార్యక్రమానికి భారీగా బాపట్ల తరలివెల్లిన చీరాల వైసిపి శ్రేణులు



**చీరాల, డిసెంబర్ 13, పెన్ పవర్**

వైయస్సార్ సిపి చీరా ల నియోజకవర్గ ఇంచార్జ్ కర ణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు, బాపట్లలో నిర్వహించి న, "అన్నదాతకు అండగా వైఎస్సార్ సీపీ" కార్యక్రమానికి హాజరయ్యేందుకు, పెద్ద సంఖ్య లో చీరాల వైసీపీ శ్రేణులు, బా పట్ల తరలి వెళ్లారు. బాపట్ల లో ని వైఎస్ఆర్సిపి కార్యాలయం, రథం బజార్ నుండి, కలెక్టర్ కా ర్యాలయంవరకు, బాపట్ల జిల్లా వ్యాప్తంగా, ఆయా నియోజకవ ర్గాల నుండి తరలివచ్చిన వైసీ పీ శ్రేణులతో కలిసి, వైసిపి ఆ ధ్వర్యంలో జరిగిన భారీ నిర సన ర్యాలీలో పాల్గొన్నారు. అ నంతరం బాపట్ల జిల్లాకలెక్టర్ ని కలిసి, రైతన్నలకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ, వినతిపత్రం అందజేశారు.కార్య క్రమానికి చీరాల నియోజకవ ర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, రైతు సోదరులు పె ద్దసంఖ్యలో తరలి వెళ్ళారు.

# సాక్షి విలేకరులపై దాడిచేసిన టీడీపీ గూండాలను అరెస్టు చేయాలి

### నిరసన ర్యాలీ నిర్వహించి, తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన చీరాల ప్రాంత జర్నలిస్టులు

### మీడియా స్వేచ్ఛను హరిం చడం దారుణమన్న చీరాల జర్నలిస్టులు

### కూటమి ప్రభుత్వం వచ్చాకే దాడులు పెరిగాయని ఆరోపణ



**చీరాల, డిసెంబర్ 13,పెన్ పవర్**

సాగునీటి సంఘాల ఎన్నికలను కవరేజ్ చేసేందుకు వెళ్లిన, సాక్షి మీడియా విలేకరు ల పై, టీడీపీ గూండాలు దాడి చేసి, పత్రికా స్వేచ్ఛను హరించి వేయాలని చూడటం దుర్మార్గ మని, పలువురు జర్నలిస్టులు అన్నారు. కడప జిల్లా వేముల లో వార్త కవరేజ్ కు వెళ్లిన సాక్షి విలేఖరులపై, టీడీపీ గూండా లు దాడి చేసి గాయపర్చడాన్ని నిరసిస్తూ, శుక్రవారం చీరాల ప్రాంత జర్నలిస్టులు తహశీల్దా ర్ కార్యాలయం వద్ద, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనం తరం తహశీల్దార్ కుర్రా గోపీ కృష్ణకు జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందించారు. ఈసం దర్భంగా జర్నలిస్టులు మాట్లా డుతూ, దేశ ప్రజా స్వామ్యం లో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడి యా ప్రతినిధులపై, టీడీపీ నా యకులు దాడి చేసి గాయపర్చ డం దుర్మార్గమన్నారు. వార్త క వరేజ్ కి వెళ్లిన, సాక్షి విలేకరుల ను బెదిరించి, దాడి చేయడం సమాజంలో మీడియా స్వేచ్ఛ ను హరించడమేనని వ్యాఖ్యా నించారు. పత్రికా స్వేచ్ఛకు భం గం వాటిల్లేలా, టీడీపీ గూండా లు వ్యవహరించి, దాడులకు పాల్పడుతున్న ఘటనలు, కూ టమి అధికారంలోకి వచ్చినప్ప టి నుంచి పెరిగిపోయాయని, ఆవేదన వ్యక్తం చేశారు. మీడి యా జోలికి వచ్చి, విలేకరులపై దాడులకు పాల్పడే వారిని, కఠి నంగా శిక్షించాలని, అందుకు ప్రత్యేక చట్టాలను రూపొందిం చాలన్నారు. దాడికి పాల్పడిన టీడీపీ గూండాలను, త్వరగా అరెస్టు చేసి, కఠినంగా శిక్షించా లని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో చీరాల ప్రాంత జర్నలి స్టులు నక్కల రమేష్ బాబు, మల్లా చంద్రశేఖర్, షేక్ బాషా, ఎస్వీ కృష్ణారెడ్డి, కె. వాసుబా బు, బి. గురునాథం, పి.కృష్ణ చైతన్య, పద్మా లోకేష్ నాయు డు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ అల్లాభక్షు తండ్రి మృతికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ నివాళి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 13**

పట్టణ సీనియర్ జర్నలిస్ట్ షేక్ అల్లాభక్షు తండ్రి అబ్దుల్ కలామ్ శుక్రవారం ఉదయం స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పట్టణం లోని సలాం తోటలో అల్లా భక్షు స్వగృహం వద్ద ఉన్న అబ్దుల్ కలాం పార్థివ దేహానికి నివాళులర్పించి వారికుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతోపాటు కార్యక్రమంలో వారి వెంట సాతులూరి కోటి , షేక్ జిలాని, షేక్ నాసరవలి , రావూరి దాసు, చోటే బాబు తదితరులున్నారు.

పెన్ పవర్

నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## జె.యన్.టి.యు.కాకినాడ వాలీబాల్ టీమ్‌కు ఎంపికైన చీరాల సెయింట్ ఆన్స్ విద్యార్థులు



**చీరాల, డిసెంబర్ 13,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి విద్యార్థులుజె.యన్. టి.యు. కాకినాడ వాలీబాల్ టీమ్ కు ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారా వు, కరస్పాండెంట్ యస్.లక్ష్మ ణ రావు లు సంయుక్తంగా తె లిపారు. ఇటీవల నరసరావు పేట ఇంజనీరింగ్ కాలేజిలో ని ర్వహించిన,జె.యన్.టి.యు.కాకినాడ సెంట్రల్ జోన్ ఇంటర్ కాలేజి వాలీబాల్ 2024 పోటీ లలో, యూనివర్సిటి టీమ్ కు జరిగిన సెలక్షన్స్ లో, కళాశాల విద్యార్థులు ఇద్దరు ఎంపికైన ట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు. యూనివర్సిటి టీమ్ సెలక్షన్స్ కళాశాల వాలీబాల్ టీమ్ నుండి జి.తేజ, ఆర్.రమణలు ఎంపికైనట్లు,కళాశాల వ్యాయా మ ఉపాధ్యాయులు అన్నం శ్రీ నివాసరావు తెలిపారు. ఎంపికై న ఇద్దరు విద్యార్థులు, ఈ నెల 18 నుండి 22వ తేది వరకు, యూనివర్సిటి ఆఫ్ కేరళలో జరగబోయే, ఇంటర్ యూనివ ర్సిటి వాలీబాల్ పోటీలలో, జె. యన్.టి.యు. కాకినాడ తర పున పాల్గొంటునట్లుతెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్,వివిధ విభాగాధిపతులు, కళాశాల వ్యాయామ ఉపాధ్యా యులు అన్నం శ్రీనివాసరావు, కళాశాల మేనేజరు ఆర్.వి. ర మణమూర్తి, అధ్యాపక, అధ్యా పకేతర సిబ్బంది, విద్యార్థినీ, వి ద్యార్థులు, జి.తేజ, ఆర్. రమ ల టీమ్, ఇంటర్ యూనివర్సి టి వాలీబాల్ పోటీలలో గెలు పొందాలని ఆకాంక్షించారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో, కనుల పండువగా అనఘాదేవి సమేత శ్రీ దత్తాత్రేయ స్వామి వారి కళ్యాణ మహోత్సవం



**వేటపాలెం, డిసెంబర్ 13,పెన్ పవర్**

దత్త జయంతి వేడుక ల్లో భాగంగా, ఏడవ రోజు శ్రీ అనఘాదేవి సమేత దత్తాత్రే యస్వామి వారి కళ్యాణ మ హోత్సవం, దత్త క్షేత్రం నందు, దత్తాత్రేయ స్వామి వారి అను జ్ఞతో, పురోహితులు కారంచేటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, ఆల య పురోహితులు మార్కండే యులు సౌజన్యంతో, అంగరం గ వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో, కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో కన్వీనర్ కె.ప్రమీలాదేవి మాట్లా డుతూ, క్షేత్రం నందు స్వామి వారి దత్త హోమం, తదుపరి అనఘా దేవి సమేత దత్తాత్రే య స్వామి వారి కళ్యాణం నిర్వహించామన్నారు.స్వామి వారి కల్యాణ మహోత్సవంలో ఆలయ అధ్యక్షులు ప్రత్తి వెంక ట సుబ్బారావు, అనంత లక్ష్మీ దంపతులు, కోశాధికారి రంగ నాయకులు దంపతులు, పద్మ నాభుని రామ్ నారాయణ దం పతులు, లోకేష్ పాల్గొన్నారు. ఈ నెల 15వ తేది జరుగనున్న శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి వేడుకల ఏర్పాట్లు ఊపందుకున్నాయి. పూజా కార్యక్రమాల అనంతరం భక్తు లకు అన్న ప్రసాదాన్ని అందజే శారు. కార్యక్రమంలో దత్త బృం దసభ్యులు మారుపోకల లక్ష్మి, పెనుగొండ భువనేశ్వరి, విజ యలక్ష్మి, బండ్ల చంద్ర, చంద్ర కళ, కుమారి సిరాం, రాజేశ్వరి, దోగుపర్తి రాంబాబు, సహాయ కార్యదర్శి కరణం మురళీకృష్ణ, కన్నయ్య, వాణి రమాదేవి తదితర దత్తపరివార్ భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కోటపాటి కుటుంబ సభ్యులు

**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 13**

పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శుక్రవారం కోటపాటి జనార్దన్ రావు , ధర్మపత్ని సుశీల , కుమారుడు కృష్ణ కుమార్ , కుమార్తె లక్ష్మీ శ్రీ, ప్రియదర్శిని, మధుసూదన్ రావు, జయ శ్రీ డాక్టర్ కోటపాటి చంద్రశేఖర్, అయ్యప్ప స్వాములకు, భవాని స్వాములకు, ఆంజనేయ స్వాములకు, శివమాల స్వాములకు శుక్రవారం శాశ్వత అన్నదాన, 60 రోజులు మంచినీళ్ల దాత కోటపాటి జనార్దన్ రావు ఈ సందర్భంగా డాక్టర్ కోటపాటి చంద్రశేఖర్ అన్నదాన కార్యక్రమాన్ని అన్నపూర్ణాదేవి ఆహారశాలలో కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం కోటపాటి చంద్రశేఖర్ కు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంబాల రోశయ్య, ఓగూరి నరసింహారావు, గద్దెరత్తయ్య నరసింహారావు అయ్యప్ప స్వాములు, మాలలు ధరించిన స్వాములు పాల్గొన్నారు.

# జాతర ప్రశాంతంలో పోలీసుల పాత్ర కీలకం

## - గంగమ్మల కమిటీ సభ్యులు





**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 13**

శ్రీకాళహస్తి పట్టణంలో ఏడు గంగమ్మల జాతర ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది ప్రశాంతంగా నిర్వహించడంలో పోలీసుల పాత్ర కీలకమని గంగమ్మల కమిటీ సభ్యులు తెలిపారు. ఆ మేరకు శుక్రవారం బేరివారి మండపం గంగమ్మ కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్, వజ్రం కిషోర్, వినయ్ లు డీఎస్పీ నరసింహమూర్తి, టూటౌన్ సీఐ వెంకటేశ్వర్లును సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గంగమ్మ ప్రసాదాలను వారికి అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జాతరలో అల్లర్లు, గొడవలు జరగడం ఇదివరకు జరిగేవని, ఇప్పుడు అటువంటి వాటికి తావులేకుండా భక్తిభావంతో ఈ ఏడాది జాతర సంబరం

# చెంగల్రారాయ రెడ్డికి ఘన నివాళి

## పేదలకు అన్నదానం

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, డిసెంబర్ 13**

శ్రీకాళహస్తి వైఎస్ఆర్ విగ్రహం వద్ద రైతు సంఘాల నాయకులు స్వర్గీయ చంగల్రాయిరెడ్డి ఐదవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి తండ్రి అయిన స్వర్గీయ చంగల్ రాయల్ రెడ్డి 5వ వర్ధంతి కార్యక్రమానికి శ్రీ కాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, స్థానిక వైసీపీ నాయకులు హాజరయ్యారు. చంగల్రాయల్ రెడ్డి చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి ఆలయ మాజీ చైర్మన్ అంజూర్ శ్రీనివాసులు, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల తంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించి పేదలకు అన్నదానం చేశారు. అంజూరు శ్రీనివాసులు మాట్లాడుతూ చంగల్ రాయల్ రెడ్డి పదిమందికి ఉపయోగపడలన్న లక్ష్యంతో జీవించారని ఆయన లేని లోటు తీర్చలేనిది అన్నారు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతంగల్ బాలాజీ రెడ్డి



మాట్లాడుతూ తమ తండ్రి పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని, ఆయన ఆశయాలును కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కంటా ఉదయ్ కుమార్, రత్నం రెడ్డి, టోపి గోపి, భరత్ కుమార్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామరథయాత్రకు రండి...!

## ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి ఆహ్వానం...!


**శ్రీకాళహస్తి - పెన్ పవరద, డిసెంబర్ 13**

తిరుపతి నుండి అయోధ్యకు వచ్చే ఏడాది మార్చి నెల చివరిలో శ్రీరామరథయాత్రను రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన్ ( ఆర్ హెచ్ వి ఎస్ ) నిర్వహించనున్నది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి యోగి ఆదిత్యనాథ్ లతోపాటు దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ మేరకు సన్నాహక కార్యక్రమాలు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన జాతీయ కన్వీనర్ వైదేహి వల్లభ శరన్ మహారాజ్, జాతీయ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ చంద్ర ద్వివేది ( రాజు భయ్యా ), నవీన్ చంద్ర శుక్ల, కృష్ణ కిషోర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బి వి సుధీర్ రెడ్డిని శుక్రవారం ఉదయం ఆయన నివాసంలో రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన అధికార ప్రతినిధి సుకుమార్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీరామ రథయాత్రకు రావలసిందిగా ఆహ్వానించారు. దీనికి ఆయన స్పందించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని తప్పకుండా శ్రీరామ రథయాత్రకు వస్తానని చెప్పడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఏమ్మెల్యే బి వి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సామ్రాజ్యంలో రామ రాజ్య స్థాపన కోసం, హిందూ భావజాలాలతో పాటు ఆధ్యాత్మికత, సనాతన ధర్మాలను క్షేత్రస్థాయిలో ప్రతి గడపకు చేరే విధంగా కార్యక్రమాలను రూపొందించడం అభినందనీయమన్నారు. తిరుపతి నుండి అయోధ్యకు సాగే శ్రీరామ రథయాత్ర ముగిసిన తరువాత కన్యాకుమారి నుంచి కాశ్మీరం వరకు రెండవ దపా శ్రీరామ రథయాత్ర ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి సుకుమార్ రాజు తెలిపారు.



## శ్రీకాళహస్తి ఎంపిడిఓ అవినీతి అక్రమాలపై విచారణ జరపండి

### - సిపిఐ నాయకులు జనమాల గురవయ్య డిమాండ్



**శ్రీకాళహస్తి - పెన్ పవర్,డిసెంబర్ 13**

శ్రీకాళహస్తి ఎంపిడిఓ అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని సిపిఐ నాయకులు జనమాల గురవయ్య డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి రూరల్ ఎంపీడీవో రఫీ ఖాన్ అవినీతిపై విచారణ జరపాలని ఈనెల మూడవ తారీఖున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య పత్రికా ప్రకటన చేయడం జరిగింది. దీనిపైన శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విచారణ అధికారి చిన్న రెడ్డప్ప విచారణ జరిపారు. జిల్లా అధికారుల స్పందించి విచారణ అధికార నియమించడం పట్ల జనమాల గురవయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ విచారణలో జనమాల గురవయ్య, మండల కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు అల్లా బక్షు తండ్రి మృతి నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రతిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 13:**

పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడుగా రచయితగా అల్లాభక్షు ఎంతోమంది యువ జర్నలిస్టులకు మార్గ దర్శనం గా పుర ప్రముఖులు రాజకీయవేత్తల తో ప్రశంసలు పొందారని స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శు క్రవారం అల్లా భక్షుతండ్రి అబ్దుల్ కలాం ఉదయం మృతి చెందడం జరిగింది,స్థానిక18వ వార్డులోని కళామందిర్ థీయటర్ వెనుక సలాం తోట లోని అల్లాభ క్షు నివాసంలో ఉంచిన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారితో పాటు, జనసేన నాయకులు తోట రాజా రమేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా,అజహరుద్దీన్, కోటేశ్వరరావు మౌలాలి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గురు దత్తాత్రేయ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రతిపాటికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 13**

పట్టణంలోని, ఫైర్ ఆఫీసు ఎదురు గల గురు దత్తాత్రేయ స్వామి వారి దేవాలయంలో శుక్రవారం 23వ వారికోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమనికి హాజరైన స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. ముందుగా ఆలయ అర్చకులు ప్రతిపాటికి స్వాగతం పలికి ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించరు, ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు తో పాటు జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్ , తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఫలించిన ఎమ్మెల్యే ఇంటూరి కృషి





**లింగసముద్రం పెన్ పవర్, డిసెంబర్ 13**

గత మూడు రోజులుగా రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ గేటు మరమ్మత్తు పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఎంతటి విపత్తు కష్టమైన గేటు మరమ్మత్తు పనులు పూర్తిచేసి రైతులకు నీరు అందించాలనే ఎమ్మెల్యే ధృడ సంకల్పం ఫలించింది. అధికారులు, బయటి నుంచి వచ్చిన నిపుణుల బృందంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఎట్టకేలకు శుక్రవారం మద్యాహ్నం నాటికి రాళ్లపాటు కుటి కాలువ గేటు మరమ్మత్తులు పూర్తయ్యాయి. అర్ధరాత్రి ప్రాజెక్టు వద్దకు వెళ్ళింది మొదలు ప్రతీ నిమిషం రైతుల నీటీ కోసమే ఎమ్మెల్యే ద్యాస సాగింది. పక్కనున్న ఉదయగిరి ఎమ్మెల్యే కందుకూరు సబ్ కలెక్టర్ ఇరువురు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి ప్రాజెక్టును సందర్శించారు. కష్ట సాధ్యమైన పనిని పూర్తి చేసిన నిపుణులకు, అధికారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.రాళ్ళపాడు కుడి కాలువ ప్రాంత రైతులు ఆనందంగా పంటను వేయవచ్చని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. భగవంతుని దయతో ఈ ఏడాది వర్షాలు కురిసి నియోజకవర్గం లోని చెరువులు, కుంటలు, ప్రాజెక్టులలో సంపూర్ణంగా నిండాయని అన్నారు. మరోసారి అధికారులను, నిపుణుల బృందానికి అభినందనలు తెలిపారు.

# పొదిలిలో ఎరువుల షాపులపై విజిలెన్స్ అధికారుల దాడులు



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 13**

పొదిలిలో శుక్రవారం నాడు విజిలెన్స్ అధికారులు ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించారు స్థానిక ఆర్టీసీ డిపో సమీపంలో గల ఎరువుల షాపులను విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ నియమ నిబంధనల ను పాటించని షాపులపై కేసులు నమోదు చేశారు విజిలెన్స్ అధికారులు జరిపిన దాడుల్లో మండల వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ కూడా పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికల కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ కృష్ణారెడ్డి

**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 13**

సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను శుక్రవారం నాడు మండల తహసిల్దార్ ఎం.వి కృష్ణారెడ్డి పరిశీలించారు సాగునీటి సంఘాలకు చెందిన ఎన్నికలు శనివారం నాడు జరగనున్నాయి ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కృష్ణారెడ్డి సాగునీటి సంఘాలకు సంబంధించిన ఎన్నికల కేంద్రాలను పరిశీలించి, అక్కడి సిబ్బందికి అవసరమైన సలహాలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణా రెడ్డి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ కే సుబ్బారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్ధంతి




































**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 13**

స్వర్గీయ మానుగుంట ఆదినారాయణ రెడ్డి 36వ వర్ధంతి సందర్భంగా మాచవరంలో ఘనంగా నిర్వహించారు. ఆయన కుమారులు మానుగుంట ప్రభాకర్ రెడ్డి, మాజీమంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. నిస్వార్ధంగా పేద ప్రజలకు సేవ చేస్తూ అండగా నిలిచారని పలువురు కొనియాడారు. అందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూరం వేణుగోపాల్ రెడ్డి, కొండూరి వసంతరావు, తోకల కొండయ్య, ఇంటూరి హరిబాబు, తొట్టెంపూడి శ్రీనివాసులు, కుమ్మర బ్రహ్మయ్య, ఆవుల మాధవరావు, ఇంటూరి మాధవరావు, గంగవరపు వెంకట్రావు, చింతలపూడి మోహన్ రావు, లింగారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సూరం శ్రీధర్ రెడ్డి, పెంచల రెడ్డి, షేక్ మహబూబ్ బాషా, కుందురు రమణారెడ్డి, గోసల వెంకా రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కూనం రామకృష్ణారెడ్డి, గంగిరెడ్డి, అనుమోలు వెంకటేశ్వర్లు, పరిటాల వీరాస్వామి, పాలేటి కోటేశ్వరరావు, మంచిరాజు వెంకట మురళీ మోహన్, దారం మాల్యాద్రి, పులి రమేష్, పబ్బిశెట్టి శివ, దారం కృష్ణమ నాయుడు, దండే రమేష్, మాదాల నరసింగరావు, నరేంద్ర రెడ్డి, సాదు మాధవరావు,నాగేశ్వరరెడ్డి, పాశం కొండయ్య, వెంకటరెడ్డి, మనోహర్, ముప్పవరపు కిషోర్, రహీం, పిడికిటి శంకర్, పంగా చిన్నప నాయుడు, మానుగుంట అభిమానులు వందలాదిమంది పాల్గొన్నారు.

## రబీ సీజన్ రైతులు సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో ఉపయోగించుకోవాలి

**దేవిరెడ్డి శ్రీనివాసులు**



**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 13**

మండల వ్యవసాయ అధికారి రైతులకు రబీ సీజన్ యందు రైతులు సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో చేరుటకు, మిముము, జొన్న, మొక్కజొన్న, శనగ, మిరప పంటలకు బీమా చెల్లింపుకు డిసెంబర్ 15, వరి పంటకు 31వ తారీకు తుది గడువు. రైతులు రబీ సీజన్ యందు సాగు చేసిన అన్నీ పంటలను, రైతుసేవాకేంద్రం సిబ్బందిని సంప్రదించి, ఈ- పంట నమోదు చేపించుకోవలని తెలిపారు. ఈ పంటలో నమోదు అయ్యి, నోటిఫై చేయబడిన పంటలకు మాత్రమే ఫసల్ బీమా యోజన పథకం వర్తిస్తుందని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా శనగ రూ.368, మిముములు రూ.103, మొక్కజొన్న రూ.105, ఎండు మిరప రూ.525, జొన్న రూ.60 లు ఎకరానికి రైతులు డిసెంబర్ 15 వ తారీకు లోపల వరి రూ.215, డిసెంబర్ 31 లోపల మీ సేవల ద్వారా గాని, సి.యస్.సి సెంటర్ల ద్వారా గాని బీమా చెల్లిచాలని తెలిపారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను వివరించిన ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు






**గుడ్లూరు, పెన్ పవర్, డిసెంబరు 13:**

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహనకు సంబంధించి మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. మండల అభివృద్ధి కార్యాలయంలో గల సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలం పరిధిని రెండు బ్యాచ్ లుగా విభజించి, శిక్షణ తరగతులను నిర్వహించ తలపెట్టారు. దీనిలో తొలి బ్యాచ్ కు 12, 13 తేదీలను ఖరారు చేసి ముగించగా, రెండవ బ్యాచ్ కు శిక్షణ తరగతులు 16, 17 తేదీలలో జరుగనున్నాయని ఎంపీడీఓ తెలిపారు. అనంతరం ఎంపీడీఓ వెంకటేశ్వరర్రావు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను క్షుణ్ణంగా వివరించారు.;ఈ శిక్షణ తరగతులకు మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితర సిబ్బంది హాజరు కావలసి ఉన్నదని ఎంపీడీవో తెలిపారు. కానీ తొలి విడత శిక్షణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో సర్పంచులు హాజరు కాకపోవడం పై ఎంపీడీవో కొంత అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులు అందరూ వారి పరిధిలో గల సర్పంచులకు సమాచారాన్ని చేరవేసి, ఈ శిక్షణ తరగతులకు తీసుకురావలసిన బాధ్యత ఉన్నదని, తొలి విడతలో హాజరుకాని సర్పంచులను రెండో విడతలో జరుగు శిక్షణ తరగతులకు తప్పనిసరిగా తీసుకురావాలని ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.గోవర్ధన్, మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్, ఏపిఎం చిన్నబాబు అంగన్వాడి సూపర్వైజర్ కె కామేశ్వరి, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ భాస్కరరావు, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి లక్ష్యాల పై శిక్షణ తరగతులు

**లింగసముద్రం పెన్ పవర్, డిసెంబర్ 13**

మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్ (పంచాయతీ అభివృద్ధి లక్ష్యాలు) శిక్షణ తరగతులు రెండవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చేయాలని సర్పంచులకు సూచించారు. ఈ శిక్షణ తరగతులు నందు సర్పంచులు సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్, పి ఆర్ ఏ ఈ ఎస్ శ్రీనివాసరావు, సిహెచ్ఓ శ్రీనివాస్, ఏటీఎం సింహాద్రి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధాదేవి తదితరులు పాల్గొన్నారు.




# మానసిక ప్రశాంతతకు యోగా దోహదం

**గ్రామాల సుస్థిరత అభివృద్ధి లక్ష్యం కార్యక్రమం లో పాల్గొన్న అధికారులకు, సిబ్బంది తో యోగా చేయించిన యోగా మాస్టర్ కళ్యాణ్**

**మానసిక ఒత్తిళ్ళను తగ్గించుకునేందుకు యోగ ఆసనాలు దోహదపడగలవు -ప్రతి ఉద్యోగి నిత్యం యోగా చేయటం ఒక అలవాటుగా చేసుకోవాలి**

**విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిళ్ళను ,శారీరక ,మానసిక ఒత్తిళ్లను యోగా ద్వారా తగ్గించుకోవచ్చు - కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి**







**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 13**

యోగ ఆసనాలు అలవాటు చేసుకోవడం వలన మానసిక ఒత్తిళ్లను తగ్గించుకోవచ్చుని, తద్వారా ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించుకోవచ్చుని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పేర్కొన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న గ్రామాల సుస్థిర అభివృద్ధి లక్ష్యం కార్యక్రమం పై కొమరోలు మండలంలోని అన్ని శాఖల అధికారులకు సిబ్బందికి గురువారం నుంచి రెండు రోజుల కొమరోలు మండల పరిషత్ సమావేశపుహాలులో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. రెండవ రోజు నిర్వహించిన శిక్షణ తరగతులకు హాజరైన అధికారులకు ,సిబ్బందికి యోగా మాస్టర్ కళ్యాణ్ యోగ ఆసనాలపై అవగాహన కల్పించి ,వారితో యోగ చేయించారు .దీనితో వేదికపై ఉన్న అధికారులు, శిక్షణ తరగతులకు హాజరైన సిబ్బంది యోగ మాస్టర్ కళ్యాణ్ సూచనలను పాటిస్తూ యోగా చేశారు. దాదాపు 15 నిమిషాల పాటు వివిధ రకాల యోగ ఆసనాలలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎంపీడీవో మస్తాన్ వలి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు ,సిబ్బంది విధి నిర్వహణలో కొంత మానసిక ఒత్తిళ్లకు గురవుతూ ఉంటారని, అయితే మానసిక ఒత్తిళ్ళను తగ్గించుకొని మానసిక ప్రశాంతత పొందేందుకు యోగ ఆసనాలు ఎంతో దోహదపడగలవని అన్నారు. యోగ ఆసనాల వలన శారీరక ,మానసిక ఆరోగ్య పరిరక్షణ కలుగుతుందన్నారు. అధికారులు సిబ్బంది ప్రతిరోజూ తీరిక సమయాలలో కనీసం అరగంట పాటు యోగా చేయటం అలవాటుగా చేసుకోవాలని ఆయన సూచించారు .ఉద్యోగులకు విధులు ఎంత ముఖ్యమో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవలసిన అవసరం కూడా అంతే ఉంటుందని వాస్తవాన్ని గుర్తించాలన్నారు. మనతోపాటు మన కుటుంబ సభ్యులను కూడా యోగ అలవాటు చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలు ఎదుర్కొనేందుకు తీవ్ర మానసిక ఒత్తిళ్లకు గురవుతుంటారని, అలాంటి వారు కూడా యోగా చేయటం వలన మానసిక ఒత్తిడి జయించి ఆరోగ్యవంతమైన ప్రశాంత జీవనం సాగించవచ్చుని తెలిపారు .అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు శిక్షణా తరగతులకు హాజరైన వారికి పలు అంశాలపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందేందుకు కృషి చేయాలన్నారు .మనిషికి ఆహారం ఎంత ముఖ్యమో స్వచ్ఛమైన నీరు కూడా అంతే ముఖ్యం అన్నారు. గ్రామాలలో గల తాగునీటి ట్యాంకులను శుభ్రం చేస్తూ ఉండాలని, నీరు సరఫరా చేసే పైపులైన్లు లీకులు కాకుండా చూడాలని, ఎక్కడైనా మురుగునీరు పైప్లైన్ ద్వారా సరఫరా అవుతున్నట్టుగా గుర్తించిన వెంటనే లీకులను నివారించేందుకు చర్యలు తీసుకుంటూ ,సమాచారాన్ని తమకు తెలియజేయాలని ఆయన కోరారు .గ్రామాలలో ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు ఆయా గ్రామాల సర్పంచులు ఇతర ప్రజా ప్రతినిధుల సమన్వయంతో కృషి చేయాలన్నారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న గ్రామాల సుస్థిరత అభివృద్ధి లక్ష్యం కార్యక్రమంలో తాగునీటికి ప్రాధాన్యత ఇచ్చారని, అందువల్ల అధికారులు సిబ్బంది ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఆశయాల అమలుకు అంకితభావంతో కృషి చేయాలని కోరారు. ఆ కార్యక్రమంలో ఎంపీడీవో మస్తాన్ వలి, పిఓపిఆర్ బ్రహ్మయ్య, వైద్య ఆరోగ్యశాఖ హెచ్ఈఓ ఆవులయ్య, పంచాయతి రాజ్ ఏఈ ఈరయ్య, తదితర అధికారులతో పాటు పంచాయతీ, గ్రామ సచివాలయాల కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వ్యవసాయ శాఖ సహాయకులు, పశుసంవర్ధక శాఖ సహాయకులు, మహిళా పోలీసులు ,తదితర శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.



# నేడే సాగునీటి సంఘాలకు ఎన్నికలు

**సాగునీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు.**

**కొమరోలు మండలంలోని 9 చెరువుల సాగునీటి సంఘాలకు ఎన్నికలు.**

**ఓటు హక్కు వినియోగించుకోనున్న2,654 మంది రైతు ఓటర్లు.**

**తొమ్మిది చెరువుల సంఘాలకు సభ్యులను, అధ్యక్ష ,కార్యదర్శులను ఎన్నుకోనున్న రైతులు.**

**9 సంవత్సరాల తరువాత జరుగుతున్న ప్రత్యక్ష ఎన్నికలు.**

**పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అధికారులు సిబ్బంది.**

**ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఏర్పడిన సందడి వాతావరణం.**

**తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు వ్యూహాలు రక్షించుకుంటున్న పార్టీలనేతలు.**

**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 13**

కొమరోలు మండలంలోని తొమ్మిది మైనర్ ఇరిగేషన్ చెరువులకు ఈనెల 14న నిర్వహించనున్న పోలింగ్ కు అధికారులు ఏర్పాటులు పూర్తి చేశారు. ఆ సందర్భంగా తొమ్మిది చెరువుల పరిధిలో 2,654 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కొమరోలు మండలంలో తొమ్మిది మైనర్ ఇరిగేషన్ చెరువుల ఉన్నాయి .వాటి పరిధిలో మొత్తం 2,654 మంది రైతు ఓటర్లు ఉన్నారు. వారిలో 1803 మంది పురుష ఓటర్లు ఉండగా, 851 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.తాటిచెర్లకు చెందిన తాడేమ్మ చెరువు పరిధిలో 107 మంది పురుష ఓటర్లు ,70 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పోసుపల్లి కు చెందిన తిమ్మరాజు చెరువు పరిధిలో 92 మంది పురుష ఓటర్లు, 32 మంది మహిళా ఓటర్లు ఉన్నారు . రెడ్డిచెర్లకు చెందిన రెడ్డి చర్ల చెరువు పరిధిలో 262 మంది పురుష ఓటర్లు, 85 మంది మహిళా ఓటర్లు ఉండగా ,ఎడమకళ్ళు కు చెందిన రావి చెరువు పరిధిలో 173 మంది పురుష ఓటర్లు, 82 మంది మహిళా ఓటర్లు ఉన్నారు .ఎడమ కళ్ళు కు చెందిన కృష్ణంరాజు చెరువు పరిధిలో 178 మంది పురుష ఓటర్లు, 61 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. రాజుపాలెం కు చెందిన దశ బంధం చెరువు పరిధిలో 161 మంది పురుష ఓటర్లు, 109 మంది మహిళా ఓటర్లు ఉండగా, పుల్లారెడ్డిపల్లి కు చెందిన గో చెరువు 163 మంది పురుష ఓటర్లు, 85 మంది మహిళా ఓటర్లు ఉన్నారు .ఇక కొమరోలు కు చెందిన దామెర్ల చెరువు పరిధిలో 370 మంది పురుష ఓటర్లు, 199 మంది మహిళా ఓటర్లు ఉండగా, పడిదప్ప చెరువు పరిధిలో 297 మంది పురుష ఓటర్లు ,128 మంది మహిళా హోటల్ ఉన్నారు .9 చెరువుల పరిధిలో పురుష ఓటర్లు 1803 మంచి ఉండగా ,మహిళా ఓటర్లు 851 మంది ఉన్నారు. వీరందరూ ఈ నెల 14వ తేదీ శనివారం జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎన్నికల నిర్వాహనకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. ఒక్కొక్క సాగునీటి సంఘం పరిధిలో 9 టీసీలు ఉండగా ఒక టీసీకి ఒక్కొక్కరు చొప్పున 9 మంది సభ్యులను ఎన్నుకుంటారు, సభ్యులు అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోనున్నారు. 2008-09 సంవత్సరంలో సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి.ఆ తర్వాత 2015లో జిల్లా వ్యాప్తంగా సాగునీటి సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షుల పదవులకు ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయని అధికారులు తెలిపారు. 9 సంవత్సరాల తరువాత సాగునీటి సంఘాలకు ప్రత్యక్ష ఎన్నికలు జరుగుతున్నందువల్ల గ్రామాలలో ఎన్నికల కోలాహలం నెలకొన్నది. తమ వర్గానికి చెందిన అభ్యర్థులను అధ్యక్ష ఉపాధ్యక్షు పదవులకు గెలిపించుకునేందుకు ఆయా గ్రామాలలోని ఇరువర్గాలు వ్యూహాలు రచించుకుంటూ ముందుకు సాగుతున్నారు .అయితే గ్రామాలలో ఏకాభిప్రాయం నెలకొల్పి సభ్యులను అధ్యక్ష కార్యదర్శులను ఎగగ్రీవంగా ఎంపిక చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. పోలింగ్ నిర్వహించేందుకు సంబంధించిన అధికారులు సిబ్బంది ఆయా గ్రామాలకు పోలింగ్ సామాగ్రితో చేరుకున్నారు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికల ప్రక్రియ జరగనున్నది. ఆ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ ఎన్నికల ఫలితాలు ప్రకటించి సభ్యులతో, అధ్యక్ష, ఉపాధ్యక్షులతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

## అనాధకు ఆధార్ అందజేసిన ఎంపీడీవో వెంకటేశ్వరరావు

**సీపీఎం చొరవపై పలువులు అభినందన**



**గుడ్లూరు, పెన్ పవర్, డిసెంబరు 13**

ఎక్కడ పుట్టాడు చెప్పేందుకు నోరు మెదపలేని, ఓ మూగ అనాధకి గుడ్లూరు ఎంపీడీవో వెంకటేశ్వరరావు సహకారంతో శుక్రవారం ఆధార్ కార్డు అందజేయడం జరిగిందని, సుమారు పది సంవత్సరాల నుంచి గుడ్లూరులో నివాసం ఉంటున్న మూగవాడైన రాము అనే అనాధకు ఆధారాలు ఏమి లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన గుడ్లూరు సిపిఎం శాఖ ఈ సమస్యను ఎంపీడీవో వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. అయితే ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఎంపీడీవో వారం రోజుల లోపే అతనికి ఆధార్ ఇప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు మండలంలోని దారకానిపాడులో జరుగుతున్న ఆధార్ ప్రత్యేక క్యాంపులో తెలియపరచి జటిలంగా మారిన ఆధార్ సమస్యను పరిష్కరించేందుకు ఎంపీడీవో చర్యలు తీసుకోవడం పట్ల గుడ్లూరు సిపిఎం శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం గుడ్లూరు నాయకులు జి.వెంకటేశ్వర్లు, కొట్టే వెంకయ్య, ఎం.జాలయ్య, దామ కృష్ణయ్య, పాలకుర్తి నాగేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మెనూ ఇంప్లిమెంట్ చేయాలి

**వసతి గృహాల్లో బోర్డర్ను కన్న పిల్లల మాదిరి చూడాలి**

**నేనుకూడా వసతి గృహాల తనిఖీ చేస్తా**

**ఎమ్మెల్యే ను కలిసిన బిసి వసతి గృహ సంక్షేమాధికారులు**

**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 13**

వసతి గృహాల్లో వసతి గృహా సంక్షేమాధికారులు పిల్లలకు నాణ్యమైన భోజనం అందిచాలని, ప్రభుత్వం నిర్ణయించిన మెనూను ఇంప్లిమెంట్ చేయాల్సిందేనని ఎమ్మెల్యే ముత్తు ముల ఆశోక్ రెడ్డి వసతి గృహ సంక్షేమాధికారులను ఆదేశించారు. శుక్రవారంనాడు బి సి వసతి గృహ సంక్షేమాధికారారులు , సహాయ బిసి సంక్షేమాధికారితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశోక్ రెడ్డి మాట్లాడుతూ వసతి వృహాల నిర్వహణ పట్ల ఎన్డీఏ ప్రభుతం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని , పేర్కొన్నారు . వసతి గృహాల్లో పేద బడుగు వర్గాల వారి పిల్లలు అధికంగా ఉంటారని వారిని కన్న బిడ్డల వలె చుచుకోవాల్సిన భాద్యత మీదే నన్నారు ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పని సరిగా అమలు చేయాలని , మెరుగైన వసతులు కల్పించాలన్నారు ,పిల్లల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు , కాకుండా వారి చదువుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు, ఈ సందర్భంగా వసతి గృహాల్లోని పిల్లల సంఖ్యను ఎమ్మెల్యే ఆరాతీశారు . అల్లినగరం లోని వసతి గృహం అద్దె భవనమని ప్రస్తుతం ఆ భవనం శిథిలావస్థకు చేరిందని , దాని స్థానంలో హైస్కూలులో మూడు గదులు ఇప్పించాలని ఆ వసతి గృహ సంక్షేమాధికారి డి హరి ప్రసాద్ కోరారు. కాకుండా ఇటీవల కోమరోలు బిసి బాలికల వసతి గృహం లో అక్రమాలకు పాల్పడి పిల్లలకు సరిగా వండి పెట్టని వంటమనిషిని బదిలీ చేయించాలని ,ఈవిషయమై ఇటీవల జిల్లా అధికారికి తామందరం పిర్యాదు చేశామని తెలిపారు. కోమరోలు బిసి బాలికల వసతి గృహంలో సిబ్బందిని నియమించాలని కోరారు , దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఉంతాధికారులతో సంప్రదిస్తానని తెలిపారు తానుకూడా వసతి గృహాలను తరచూ తనిఖీ చేస్తానన్నారు . ఈ సమీక్షా కార్యక్రమంలో బిసి సహాయ సంక్షేమాధికారి సుబ్బారావు వసతి గృసంక్షేమాధికారులు పాల్గొన్నారు.



